# పదనిష్పాదన కళ (18)

## The joy of coining new words!

తాడేపల్లి లలితాబాలసుబ్రహ్మణ్యం



**భాషాశాస్త్రం:** పదనిష్పాదన కళ (18)

**రచన:** తాడేపల్లి లలితాబాలసుబ్రహ్మణ్యం

ప్రచురణ: కినిగె పత్రిక http://patrika.kinige.com

కాలం: సెప్టెంబరు 2014

శాశ్వత లింకు : http://patrika.kinige.com/?p=3491

©Author.

**What can you do with this document?**

Read it!
Store this PDF on your device.
Share the link with your friends
Share this PDF with your friends via personal communication (e.g. email)
Take printouts for personal use

**What is not allowed by Owner of this document?**

Editing the document. No page to be removed or added.
Distributing to public (instead kindly share the link to Kinige given above)

దీని ముందుభాగం

**(ii) ఆదివృద్ధిమాత్ర విశేషణాలు :– పైవిధంగా ‘ఇక’ ప్రత్యయాన్ని చేర్చకుండానే పదాది అచ్చుని వృద్ధిగా మార్చడం ద్వారా కూడా విశేషణాల్ని నిష్పాదిస్తారు.** ఇలా నిష్పన్నమైనవాటిల్లో కొన్ని కాలక్రమేణా వ్యవహారంలో నామవాచకాలుగా స్థిర పడ్డాయి.

*ఉరస్ (హృదయం) –> ఔరసుడు (కోరుకుని కన్న కొడుకు)*

*ఏణం (జింక) –> ఐణం (జింకచర్మం)*

*కర్మ (పని) –> కార్ముడు (పనిచేసేవాడు)*

*కుముదం (తెల్లకలువ) –> కౌముది ( వెన్నెల = తెల్లకలువల్ని వికసింపజేసేది)*

*ఛందస్ (వేదం) –> ఛాందసుడు (వేదాధ్యయనం తప్ప ఇంకేమీ తెలియనివాడు, ఇంకేదీ ముఖ్యం కానివాడు)*

*తిల (నువ్వులు) –> తైలం (నూనె = మొదట్లో నువ్వుల నుంచి మాత్రమే తీయబడేది)*

*తేజస్ (అగ్ని) –> తైజసం (లోహం = అగ్నిలో కఱిగేది)*

*ధూర్ (కాడి) –> ధౌరేయం (కాడి మోసేది = ఎద్దు ; ధౌరేయుడు = సమర్థుడు)*

*పంథా –> పాంథుడు*

*పయస్ (పాలు) –> పాయసం (పాలతో కలిపి వండిన అన్నం)*

*పురం (ఊరు) –> పౌరుడు (ఊరి వాస్తవ్యుడు)*

*సూరుడు (సూర్యుడు) –> సౌర (శక్తి, సౌర కుటుంబం మొ॥ )*

**(iii) యాంతాలు :– పదాంత అచ్చు స్థానంలో ‘య’ ప్రత్యయాన్ని చేఱుస్తారు.** కానీ ఇలాంటి నిర్మాణాల్లో హెచ్చుశాతం కాలక్రమేణా నామవాచకాలయ్యాయి. ఉదాహరణకి–

*అహస్ –> అహస్యం (పగటిపూట చేయదగినది)*

*ఆచారం –> ఆచార్యుడు (ఆచారాన్ని నేర్పేవాడు)*

*ఈశాన –> ఈశాన్యం*

*వాయు -> వాయవ్యం*

*కవి -> కావ్యం*

*రాజా -> రాజ్యం*

*తపస్ -> తపస్య (అదే)*

*నమస్ -> నమస్య (అదే)*

*పథం -> పథ్యం (వైద్యుడు సూచించిన ఆహారమార్గం)*

*పాదం -> పాద్యం (కాళ్ళు కడుక్కోవడానికి)*

*భృతం -> భృత్యుడు (జీతం తీసుకుని పనిచేసేవాడు)*

*రథం -> రథ్య (ప్రధాన రహదారి, పలు రథాలు వెళ్ళదగ్గ మార్గం)*

*రహస్ -> రహస్యం (అదే)*

*వనం -> వన్యం (అడవిజంతువు)*

*వీర (పురుషుడు) -> వీర్యం (అతనికి సంబంధించినది)*

**పదాది అక్షరం సంయుక్తమైతే** 'ఇయ' **ప్రత్యయాన్ని చేర్చాలి.** ఉదాహరణకి,

సముద్రం -> సముద్రియం

**(iv) ఈయాంతాలు :- (అ) అకారాంత, ఈకారాంత పదాల యొక్క చివటి అచ్చు స్థానంలో** 'ఈయ' **ప్రత్య యాన్ని చేఱుస్తారు.** ఉదాహరణకి-

*అంతరం (మధ్య) -> అంతరీయం*

*(నడుము నుంచి క్రింది వఱకు ధరించబడేది – ధోవతి లేదా చీర)*

*(కాకమూ, తాళమూ) కాకతాళం -> కాకతాళీయం*

*జిహ్వామూలం -> జిహ్వామూలీయం*

*దేశం -> దేశీయం*

*ప్రాంతం -> ప్రాంతీయం*

*భారతం -> భారతీయం*

*భోజరాజు -> భోజరాజీయం*

*రాష్ట్రం -> రాష్ట్రీయం*

*శతరుద్రం -> శతరుద్రీయం*

*శాస్త్రం -> శాస్త్రీయం*

*స్వం -> స్వీయం*

*స్థానం -> స్థానీయం*

*సింహళం -> సింహళీయం*

**(ఆ) 'ఈయ' ప్రత్యయాన్ని నేరుగా చేర్చడానికి సాధ్యం కాని సందర్భాల్లో** 'కీయ' **అని చేర్చవచ్చు.** ఉదాహరణకి,

*రాజ -> రాజకీయ*

*పర -> పరకీయ*

**(ఆ) 'ఆ, ఇ' అనే అచ్చులు అంతంలో గల పదాలకు 'ఈయ' ప్రత్యయం చేఱినప్పుడు మొదటి అక్షరపు అచ్చుకు వృద్ధి వస్తుంది. ప్రత్యయం 'ఏయ' అవుతుంది.** ఉదాహరణకి–

*రేఖా (గీత) -> రైఖేయం (గీతలా సన్నగా, వరుసగా)*

*లంకా -> లాంకేయుడు (లంకారాజ్య వాస్తవ్యుడు)*

*వినతా -> వైనతేయుడు (వినత కుమారుడు = గరుత్మంతుడు)*

*శిలా (ఱాయి) -> శైలేయం (ఱాతి నుండి పుట్టినది)*

*సరమా (కుక్కలకు ఆదిమాత అయిన దేవత) -> సారమేయం (కుక్క)*

*అగ్ని -> ఆగ్నేయం*

*జ్ఞాతి (బంధువు) -> జ్ఞాతేయం (బంధువుల సమూహం)*

*వ్రీహి (వఱి) -> వ్రైహేయం (వఱి పండడానికి పనికొచ్చేది = వఱినేల)*

*శక్తి -> శాక్తేయం (పరమాత్మను దేవీరూపంగా ఉపాసించే ఒక హిందూ మతశాఖ)*

*సురభి (కామధేనువు) -> సౌరభేయి (కామధేనువు యొక్క సంతానం = ఆవు)*

**(v) <u>ఈనాంతాలు</u> :- (అ) పదాంత అచ్చు స్థానంలో** 'ఈన' **ప్రత్యయాన్ని చేఱుస్తారు.** ఉదాహరణకి–

*అత్యంతం (మిక్కిలి) -> అత్యంతీన (మిక్కిలి వేగంగా వెళ్లే)*

*అనుకామం (ఇష్టప్రకారం) ->అనుకామీన (ఇష్టం వచ్చినట్లు వెళ్ళే)*

*కాలం ->కాలీన*

*నవం ->నవీన*

*యుగం -> యుగీన*

*విశ్వజనం -> విశ్వజనీన*

*సమామ్ సమామ్ (ప్రతిసంవత్సరమూ) -> సమాంసమీన (ప్రతిసంవత్సరమూ జఱిగే)*

*సర్వజనం (జనమంతా) -> సర్వజనీన*

*హ్యంగవం (నిన్నటి పాలు) -> హైయంగవీనం (వాటినుంచి తీసిన నెయ్యి)*

**(ఆ) మూలపదంలో రేఫ ఉంటే** 'ఈన' **ప్రత్యయం** ఈణ' **గా మారుతుంది. ఉదాహరణకి,**

*కర్మ(పని) -> కర్మీణ (పనిచేసే)'*

*పారం (అవతలి ఒడ్డు) -> పారీణ (అవతలి ఒడ్డుకు చేఱుకున్న)*

**(vi) ఏరాంతాలు :- పదాంత అచ్చు స్థానంలో** 'ఏర' **ప్రత్యయాన్ని చేఱుస్తారు.** ఇది చేఱినప్పుడు పదాది అచ్చుకు వృద్ధి వస్తుంది. ఉదాహరణకి-

*కులటా (దుశ్శీల) -> కౌలటేర (దుశ్శీలకు పుట్టిన)*

*దాస (పనివాడు) -> దాసేర (పనివాడికి పుట్టిన)*

*దేవ (ప్రభువు) -> దేవేరి (ప్రభువు భార్య)*

ఈ తెలుగు నిర్మాణాలు మఱీ ఎక్కువ లేవు. దీన్ని విస్తృత ప్రయోగంలోకి తేవాల్సిన అవసరం ఉంది.

**(vii) పరాంతాలు :- ఏ పదానికైనా '*పరం*' అని చేర్చడం ద్వారా విశేషణంగా మార్చవచ్చు.** దీన్ని 'సంబంధించిన' అనే అర్థంలోనే కాక, 'చెందిన, అధీనమైన, వైపు, కోణం' అనే అర్థంలో కూడా వాడతారు. ఉదాహరణకి,

*వ్యక్తి -> వ్యక్తిపరం     వ్యక్తిపర వైవిధ్యం*

*సాహిత్యం -> సాహిత్యపరం   సాహిత్యపర ఆసక్తులు*

*వృత్తి –> వృత్తిపరం  వృత్తిపర సూక్ష్మాలు*

*వాతావరణం –> వాతావరణపరం  వాతావరణపర అనిశ్చితులు*

*సమాజపరం –> సమాజపరం సమాజపర ఆస్తి*

*సిద్ధాంతం –> సిద్ధాంతపరం  సిద్ధాంతపర అభ్యంతరాలు*

*రక్షణ –> రక్షణపరం  క్షణపర సమస్యలు*

*భద్రత –> భద్రతాపరం  భద్రతాపర జాగ్రత్తలు*

**(viii) ఏ నియమానికీ లోబడని విశేషణకార్యాలు** : ఇవి అనంతంగా ఉన్నాయి. వీటిని ప్రయోగం నిఘంటువుల ద్వారానే గ్రహించను వీలుపడుతుంది. ఉదాహరణకి–

*పుంస్ –> పౌంస్న (పురుషులకు సంబంధించిన)*

*స్త్రీ –> స్త్రైణ (స్త్రీలకు సంబంధించిన)* మొ॥

*(తరువాయి భాగం వచ్చే వారం)*

For Latest Telugu Books - Visit now:
Kinige.com